REGD No. H 18 ప్రతి 0-25 పై. 10-6-66 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 23

# ఏ. సి. ది సమస్యే కాదు

## ముఖ్యమంత్రి ఎదుర్కోవలసింది, తట్టుకోవలసింది సంజీవరెడ్డినే!

### ఎటూ తేల్చుకోలేక కాంగ్రెస్‌వాదుల అయోమయస్థితి!

( మా హైదరాబాదు విలేఖరి )

వ్యవసాయం నీటిపారుదల మంత్రి ఏ. సి. ని మంత్రివర్గంనుండి తొలగిస్తున్నారు, ఇది రేపో ఎల్లుండో జరిగిపోతుందన్న పుకార్లు రాజధానంతటా అది సోమవారాల్లో దట్టంగా వ్యాపించి విలేఖర్లను నానా యాతనలు పెట్టాయంటే నమ్మండి.

దానికితోడు ముఖ్యమంత్రి ఆదివారం మధ్యాహ్నం గవర్నరును రాజభవనంలో కలుసుకొని గంటన్నరకు పైగా సంభాషించారు. అక్కడినుంచి నేరుగా దేవరకొండ వెళ్లిపోయారు.

నల్లగొండ జిల్లాలోని దేవరకొండలో ఆదివారం సాయంత్రం సభను ఏర్పాటు చేసింది అక్కడి పంచాయతీసమితి అధ్యక్షుడు నారాయణరెడ్డి. ఈ నారాయణరెడ్డి క్రితం ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్టు పైపోటీ చేసి ఓడిపోయారు. ఈయన ప్రస్తుతం



అక్కడి పంచాయతీసమితి అధ్యక్షుడు. బహిరంగసభ నేర్పాటు చేసింది సమితి వారైనా అద్చం కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంకోసం వుద్దేశించబడి వినియోగించబడింది. అందులో ప్రసంగించిన వారిలో ముఖ్యమంత్రి మినహా అందరూ కమ్యూనిస్టులను విమర్శిస్తూ దుయ్యబట్టుతూ ప్రసంగాలు చేశారు.

ఈ సభ జరగడానికి రెండురోజులు ముందుగా ప్రభుత్వ సమాచార శాఖవారు విలేఖరులను అసభకు రావలసిందనిన్నీ, వారికి సమాచారశాఖావాహనాలు ఏర్పాటు చేస్తున్నామనిన్నీ తెలపడమే కాక ముఖ్యమంత్రి ఆ సమావేశంలో ఒక ముఖ్యమైన ప్రకటనేదో చేయబోతున్నారనిన్నీ ధ్వనించేటట్టు ఆహ్వానాలు పంపించారు. భోజనాదిసౌకర్యాలుకూడా ఏర్పాటు చేశారని అందులో పేర్కొనడంవల్ల ఇలాంటి అవకాశాలకోసకే నిరీక్షించే పలువురు

—తరువాయి 12 వ పేజీలో

ముఖ్యమంత్రి మొదటి విజయం

# సంజీవరెడ్డిగారి ఫోన్ ఆదేశం: సభ్యుల పెడచెవి!

## కౌన్సిల్ అభ్యర్థుల సెలక్షన్ కథ

(మా రాజకీయ పరిశీలకుడు)

ఆంధ్రకాంగ్రెస్‌లో నూతనాధ్యాయం ప్రారంభమైంది. ముసుగులో వుండిన నీలం సంజీవరెడ్డి-ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారల విభేదాలు బహిరంగమైపోయాయి. సంజీవరెడ్డిగారితో ప్రారంభమైన వర్గపోరాటంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి మొదటివిజయం సాధించారు. కౌన్సిల్ అభ్యర్థుల నిర్ణయంలో హైదరాబాదులో ప్రారంభమైన పోరు, ఇప్పుడు ఢిల్లీకి మారింది.

బ్రహ్మానందరెడ్డిగారితో సామరస్య సంప్రతింపులకు ఢిల్లీకి పిలిచిన శ్రీ సంజీవరెడ్డి; అభ్యర్థుల నిర్ణయంలో కమిటీ సభ్యులకు టెలిఫోన్లలో ఆదేశాలిచ్చినట్లు; కొందరు వాటిని పెడచెవిని పెట్టినట్లు ఒకవదంతి వినవస్తున్నది.

ఆంధ్ర రాజకీయాలలో ఈవారం పరిణామాలు అనూహితమైనవి కాకపోయినా, శరవేగంతో మార్పుచెందినవని మాత్రం చెప్పకతప్పదు. శ్రీ నీలం సంజీవరెడ్డి-ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారల మధ్య అంతరంగికంగా పొడసూపిన విభేదాలు,ఇంత శీఘ్రగతిని బహిరంగసంఘర్షణకుదారితీస్తుందని ఎవ్వరూ వూహించలేకపోయారు. అనూహితమైన విషయాలు సంభవమైనప్పుడు వుండే సంచలనం, మామూలు సంఘటనలప్పుడు వుండదు. అందువల్లే ఈ వారంలో ఆంధ్రదేశం రాజకీయంగా మంది "సెన్సేషన్"లో పడిపోయింది.



కౌన్సిల్ అభ్యర్థుల నిర్ణయంసంజీవరెడ్డి వర్గ బలాబలాలనిరూపణకు రంగాన్ని కల్పించింది. టైటకు ఏ. సి. సుబ్బారెడ్డి, నూకలరామచంద్రారెడ్డిగారలు కనపడినా, వారిని నడిపేది నీలం సంజీవరెడ్డిగారే

—తరువాయి 6 వ పేజీలో


## విద్యార్థులకు గొప్ప అవకాశము

మా ఫ్యాక్టరీ అడ్వర్టయిజుమెంటుకొరకుగాను విద్యార్థులకు అవసరమగు నోటుబుక్కులు, గ్రాఫ్ బుక్కులు, బౌండుబుక్కులు సరుకు వున్నంతవరకు ఈ క్రింద కనుపరచిన ధరలకు 15-6-66 నుండి మా షో రూములో విక్రయమునకు సిద్ధముగా యున్నవని తెలుపుటకు సంతసించుచున్నాము.

**ఎక్సర్‌సైజు నోటుబుక్కులు:**

| | |
|---|---|
| 40 పేజీలు బుక్కు 1-కి | 0-09 పైసలు |
| 60 పేజీలు బుక్కు 1-కి | 0-14 ,, |
| 80 పేజీలు బుక్కు 1-కి | 0-18 ,, |
| 120 పేజీలు బుక్కు 1-కి | 0-27 ,, |

**బౌండు నోటుబుక్కులు:**

| | |
|---|---|
| 2 క్వయర్లు బుక్కు 1-కి | 0-30 పైసలు |
| 3 క్వయర్లు బుక్కు 1-కి | 0-40 ,, |
| 4 క్వయర్లు బుక్కు 1-కి | 0-50 ,, |
| 5 క్వయర్లు బుక్కు 1-కి | 0-60 ,, |
| 6 క్వయర్లు బుక్కు 1-కి | 0-70 ,, |
| 200 పేజీలు బుక్కు 1-కి | 0-70 ,, |
| 300 పేజీలు బుక్కు 1-కి | 1-00 ,, |
| పెద్ద గ్రాఫు బుక్కు 1-కి | 0-30 ,, |

## రాయలసీమ పౌరులకు మా సేవ

మా ఖాతాదారుల, శ్రేయోభిలాషుల కోర్కెననుసరించి రాయలసీమ ప్రాంతీయులకు ప్రత్యేకించి తిరుపతిపట్టణ పౌరులకు, యాత్రికులకు సేవచేయు నిమిత్తం యీ క్రింద అడ్రసున్న 13-6-66 తేదీన మా షో రూము ప్రారంభించుచున్నామని తెలియచేయుటకు ఎక్కువ సంతసించుచున్నాము. ఈ షో రూమునందు ఖ్యాతివహించిన మా స్పెషల్ బ్రెడ్స్, బన్నులు, కేకులు, రస్కు, త్రైప్రూట్సు, పండ్లరసములు వగైరా అన్నిరకముల ఆహారపదార్థములు లభించగల సదుపాయములు గావింపబడినవి.

# పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరీ

సుబేదారుపేట – నెల్లూరు. 14/132 టి. పి. ఏరియా, తిరుపతి.

